# ఎవడు చెప్పిండ్రా Lyrics in Telugu

ఎవ్వడు జెప్పిండ్రా
అరె ఎవ్వడు జెప్పిండ్రా
లవ్ ఫెయిలైతే గడ్డాలు బెంచాలని
తాగి అడ్డంగా రోడ్ల మీద బండాలని

నేన్ జెప్తాన... చల్ నేన్ జెప్తాన
పెంచిన గడ్డాలు కొరగాలని
హ్యాండిచ్చిన పోరి పీడ బొయ్యిందని
డీజే బెట్టాలనీ... ధావతియ్యాలని

ఏ, పోరి లోపలుంటే గుండె బండరాయిరా
దాన్ని దీశి బైటెత్తే ఎంత హాయిరా
గాయి గాయి గాకురా... గుడ్బై హ్యాపీ రా

బండి నడిపేటోడికి లైసెన్సు ఉన్నట్టు
లైను ఏసేటోడికి లవ్వు సెన్సు ఉండాలిరా

అరె ఎవ్వడు జెప్పిండ్రా
అరె ఎవ్వడు జెప్పిండ్రా
లవ్వు ఫెయిలైనోడు సావాలని
Bharatlyrics.com
దోస్తు గాళ్ళకే దూరం గావాలని

నేన్ జెప్తాన... చల్ నేన్ జెప్తాన
లవరు కొరకు లివరు పాడు కావొద్దని
లవ్వులోన ఫెయిలైన పాసేనని
పరేషానొద్దని పాగల్ గావొద్దని

అరె మస్తు సెప్పినవ్రా
అరె సూపర్ సెప్పినవ్రా

అరె పోరి లోపలుంటే గిచ్చుతాదిరా
మనసులోపలుంచుకుంటే గుచ్చుతాదిరా
లైను వేసే ముందు... లైటు దీసుకోరా
లవ్వు ఫెయిలైతే ఫీలేమి గాకుండా
పోరీని లోపలుంచి దీశి పారెయ్ రా

డియ్యాం డియ్యాం డి గ డి గ
ఇదేందిరా..? ఇది హార్మోనియం అన్న
నెక్స్ ఫ్లూటు కూడా వాయిస్తా

అరె లెక్కలేని పెగ్గులు తాగినగాని
లక్కీ డ్రాపును ఇడ్సిపెట్టొద్దు
కిక్కెంతెక్కినా పర్వాలేదు గాని

లవ్వర్ను తల్సుకుంట
ఎక్కి ఎక్కి ఏడ్సుడు మర్సిపోవద్దు

అరె లవ్వు ఫెయిలైందని బాధ పడకుండా
బగ్గ తాగి బజాట్ల పండి బొర్రుకుంట
పిచ్చి లేసి తిరుగుతాంటే
పిల్ల ఫీలైపోయి అయ్యో పాపం అనుకుంటానంటే
అప్పటికే జీవితం సంక నాకి పోతే
దాంట్లే ఉన్న సంబరం
స్టఫులో కూడా ఉండదన్న రమేషన్నా, ఆ ఆ

ఎవ్వడు జెప్పిండ్రా
అరె ఎవ్వడు జెప్పిండ్రా
పొల్ల హ్యాండిస్తే మైండంతా షాకేనని
ఆ షాకులోన లైఫు సంక నాకేనని

ఏయ్, నేన్ జెప్తాన... చల్ నేన్ జెప్తాన
సదువుకే సప్లమెంటరీ ఫీలుందని
లవ్వుకేమో నో ఎంట్రీ గోలుందని
లుక్స్ కలిపే ముందు... ఫిక్స్ గావాలని

అర్రె ఏం జెప్పినవ్రా
అబ్బా మస్తు జెప్పినవ్రా
అరె ఇరగదీసినవ్రా
అరె సూపర్ జెప్పినవ్రా

అరె రమేషు ఆ కళ్ళళ్ళకేలి నీళ్ళెందిరా..?
పోరి యాదికొత్తాందిరా
పోర్లేదు మన్ను లేదని ఇప్పడ్దాంక
కథలు జెప్పినవ్ కద్రా
అది తాగక ముందురా
తాగిన్ తర్వాత మస్తు యాదికొత్తాందిరా
తుఫ్, నీ యబ్బ

ఏమో జెప్పినవ్... ఏతుల్ జెప్పినవ్
పోరి నీ గుండెలోంచి పోతలేదురో
దాన్ని తీసుడు నీ శాత గాదురో
అది లేకుంటే బతుకలేవురో
ఒక్క మెతుకు కూడా మింగలేవురో

అరె దాన్ని రెండు కళ్ళు జెశి
మెదడులోన దాని తోశి
గుండెలోన దాన్ని దాశి
తెల్లందాక నిదర గాశి
ఇంత జేసినంక నా మనసు కోసి
కారం బూసి మంట బెట్టి పోయిందిరో

సచ్చినా దాన్ని మరువరో

ఆ పోరి లేకపోతే పొడ్సుకొని సత్తా
అర్ రే ఆగురా ఆగురా
తుఫ్ నీ కందులు గాల.

*More Lyrics from [Badmash Gallaki Bumper Offer]*

BHARAT lyrics